కరపత్రాలు విడుదల

అవగాహన కరపత్రాలు విడుదల చేస్తున్న సబ్ కలెక్టర్ యువరాజ్ మర్మట్, ఏఎస్పీ కాజల్

ఎదులాపురం, జనవరి 29 : ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలంలోని కేస్లాపూర్‌లో నిర్వహిస్తున్న నాగోబా జాతర సందర్భంగా ఐసీడీఎస్, ఐసీపీఎస్, షుర్ ఎన్జీవో ఆధ్వర్యంలో స్టాల్స్ ఏర్పాటు చేశారు. బుధవారం షుర్ ఎన్జీవోకు సంబంధించిన కరపత్రాలను ఉట్నూర్ సబ్ కలెక్టర్ యువరాజ్ మర్మట్, ఏఎస్పీ కాజల్, డీఎల్ఎస్ఏ కార్యదర్శి సౌజన్య విడుదల చేశారు. ఈ సందర్భంగా ఉట్నూర్ సబ్ కలెక్టర్ మాట్లాడుతూ జాతర సందర్భంగా షుర్ ఎన్జీవో ఆధ్వర్యంలో బాల్యవివాహాలు, బాలల అక్రమ రవాణా, బాల కార్మికులపై అవగాహన కార్యక్రమాలు కల్పించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ గ్రేడ్ వన్ సూపర్‌వైజర్ మంజులత, గ్రేడ్-2 సూపర్ వైజర్లు నిర్మల, విజయ, షుర్ ఎన్జీవో జిల్లా కోఆర్డినేటర్ వినోద్, ఫీల్డ్ సూపర్‌వైజర్ కిరణ్, ఐసీడీఎస్, ఐసీపీఎస్, మహిళా సాధికారత సిబ్బంది అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి

- బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్

బోథ్, జనవరి 29: యువత క్రీడల్లో రాణించాలని బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ అన్నారు. ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలంలోని ధన్నూర్ గ్రామంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ బుధవారం ముగిసింది. మొదటి బహుమతి గెలుచుకున్న ధన్నూర్ ఫ్రెండ్స్ యూత్‌కు రూ. 25 వేలు, ట్రోఫీ, రెండవ బహుమతి దక్కించుకున్న అంబేద్కర్ యూత్‌కు రూ.15 వేలు, ట్రోఫీని ఎమ్మెల్యే అందజేశారు. యూత్ సభ్యులు ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు తుల శ్రీనివాస్, రాథోడ్ సజన్, యువ నాయకుడు బాపురెడ్డి పాల్గొన్నారు.

బోథ్ : బహుమతి అందజేస్తున్న బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్

ఎమ్మెల్యేను కలిసిన ఉమర్ద గ్రామస్తులు

ఇచ్చోడ, జనవరి 29: ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలంలోని ఉమర్ద గ్రామ పెద్దలు బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్‌ను కలిసి సమస్యలు వివరించారు. తమ గ్రామాన్ని ప్రత్యేక గ్రామపంచాయతీగా మార్చాలని, గ్రామానికి త్రీఫేజ్ కరెంట్ ఏర్పాటు చేయాలని కోరారు. ప్రధాన సమస్య అయిన రోడ్డు నిర్మాణం చేపట్టి సమస్యలు పరిష్కరించాలన్నారు. ఎమ్మెల్యే గ్రామస్తులతో మాట్లాడుతూ గ్రామానికి బీటీ రోడ్డు మంజూరు అయిందని కొన్ని నెలల్లోనే పనులు మొదలు పెడతారని తెలిపారు. తాత్కాలికంగా రోడ్డు ఏర్పాటు కోసం కృషి చేస్తానని అన్నారు.

దవాఖాన సమస్యలపై దృష్టి సారించండి

నేరడిగొండ, జనవరి 29 : ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సమస్యలతో ఇబ్బందులున్నాయని వాటి పరిష్కారానికి కృషి చేయాలని పీహెచ్‌సీ వైద్యుడు సద్దాం, సిబ్బంది బుధవారం నేరడిగొండలోని నివాసంలో బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్‌ను కలిసి విన్నవించారు. దవాఖానలో డాక్టర్ పోస్టులతో పాటు మరికొన్ని ఖాళీగా ఉండడంతో ప్రజలకు పూర్తి స్థాయి వైద్యసేవలు అందించలేక పోతున్నామని పేర్కొన్నారు. తప్పకుండా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని ఖాళీ పోస్టుల భర్తీకి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ముందుగా ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు. ఆయనను కలిసిన వారిలో డాక్టర్‌తో పాటు హెచ్ఈవో రవీందర్, హెల్త్ సూపర్‌వైజర్ సంతోష్, ఫార్మాసిస్టు శ్రీనివాస్, ఎల్‌టీ ఉత్తమ్‌సింగ్, హెల్త్ అసిస్టెంట్ నరేందర్ రెడ్డి, సాయన్న, వైద్య సిబ్బంది ఉన్నారు.

ధ్యాన కేంద్ర వార్షికోత్సవానికి ఆహ్వానం

ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలంలోని కోకస్మన్నూర్ గ్రామంలో నిర్వహించే ధ్యాన కేంద్రం 20వ వార్షికోత్సవ వేడుకలకు హాజరుకావాలని బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్‌కు నిర్వాహకులు నేరడిగొండలో ఆయన నివాసంలో ఆహ్వాన పత్రికను అందజేశారు.

రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

బోథ్, జనవరి 29 : కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నిలువున మోసం చేస్తుందని బోథ్ మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్ మండిపడ్డారు. బుధవారం ఆదిలాబాద్ జిల్లా సోనాలలో ఆయన విలేకరులతో మాట్లాడారు. రైతులకు రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇచ్చామంటూ కాంగ్రెస్ నాయకులు మోసం చేస్తున్నారని దుయ్యబట్టారు. ఈ నెల 26వ తేదీన రైతుల ఖాతాల్లోకి రైతు భరోసా డబ్బులు జమ చేస్తామని చెప్పి పైలెట్ గ్రామం అంటూ మండలంలోని ఒక గ్రామానికి చెందిన వారికే వేసి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో రైతులు, అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగిందన్నారు. సీఎం రేవంత్ పాలన ఏ వర్గానికి న్యాయం జరగలేదన్నారు. కాంగ్రెస్ నాయకులు పథకాలపై చర్చకు సిద్ధామని సవాల్ విసిరారు.

రెండు గ్యాంగ్‌ల మధ్య ఘర్షణ

భైంసా, జనవరి 29 : నిర్మల్ జిల్లా భైంసాలో రెండు గ్యాంగ్‌ల మధ్య ఘర్షణ తలెత్తగా ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. పట్టణ సీఐ గోపీనాథ్ వివరాల ప్రకారం.. పట్టణానికి చెందిన ఇర్ఫాన్, ఇర్ఫాన్ పార్లె మధ్య ఆర్థిక లావాదేవీల విషయమై మంగళవారం ఘర్షణ తలెత్తింది. తర్వాత మధ్యవర్తులు కల్పించుకోగా వివాదం సద్దుమణిగింది. బుధవారం ఇర్ఫాన్ పార్లే ఇంటి వద్ద ఇర్ఫాన్‌కు చెందిన కొందరు వ్యక్తులు అనుమానాస్పదంగా తిరగడంతో ఇర్ఫాన్ పార్లే పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు వస్తుండగా ఇర్ఫాన్ వర్గం అడ్డగించి దాడికి పాల్పడ్డారు. దీంతో ఇర్ఫాన్ వర్గం వారు సైతం ఎదుటి వర్గంపై దాడికి పాల్పడ్డారు. ఘటనలో ఇద్దరికి తీవ్ర గాయాలు కాగా ఏరియా దవాఖానకు తరలించారు. ఇరు వర్గాల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

PUBLIC NOTICE

All the General public hereby informed that Smt.Yanugandula Padmala Devi W/o. Thulasi Srinivas R/o. Khanapur is the absolute owner and Possessor of the Plot No. 37 in Sy.No. 57/అ, admeasuring 2000 Sq.feet = 222.22 Sq.yards = 185,79 Sq. meters situated at Venkatapur Village, under the limits of Municipality Nirmal, Dist. Nirmal, which is bounded by East: 30' wide road, West: plot no. 36, North: plot No. 34 (after 20 plots H.No. 8-1-167), South: Plot No. 38. That she purchased the said property through Register sale deed bearing document No. 5062/2021 dated 02.07.2021 SRO Nirmal from Sri. Ravula narayana Reddy S/o. Mallanna. That on 19.01.2025 she was waiting at bus stand to ascend a bus of Adilabad to go to her parents house. By the time she carried a bag and kept the same beside her and sat in the steel chairs laid in the bus stand. When the bus to Adilabad has come, she searched for her bag to ascend the bus going to Adilabad. But she could not found. She lost her bag in the bus stand and the said bag contains document no. 4617/2007. In the above circumstances, she thoroughly enquired for the said bag all corners of bus stand. But in vain. That she lodged a complaint to the Police by filing a requisition informing the matter to the police officials at Nirmal vide application no. 15202401251703138047 on 24.01.2025.

That the said Yanugandula Padmala Devi intending to mortgage the property covered under the said sale deed to LICHFL for the purpose of housing loan. In the circumstances, anybody got any claim or objections over the said property. They shall file their objections in this office within in **7 days** of this publication. Thereafter any objection or claim made any body shall not be considered and entertain.

SD/- J.KRISHNA MOHAN RAO, Advocate
H.No. 1-3-131/15/2, Sasthrinagar (South)
Nirmal, Dist.Nirmal-504106, Cell:99592 98938

CHANGE OF NAME

★I, PARVATALWAR ANUSAYA VENKATAYYA W/o. KRISHNA KOTHAPALLI age:45, H.No. 9-3-100, contractor Basthi, Bellampalli Dist: Mancherial, I Have changed my name from PARVATALWAR ANUSAYA VENKATAYYA. (Old Name) to **PAVANI KOTTAPALLI** (NEW NAME) **W/o. KRISHNA KOTTAPALLI.**

NTK-0000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలని నిరసన

భైంసాటౌన్: ఎంపీడీవోకు వినతిపత్రం అందజేస్తున్న ఉపాధి హామీ సిబ్బంది

భైంసాటౌన్, జనవరి 29: మూడు నెలల పెండింగ్ వేతనాలు చెల్లించాలని ఉపాధి హామీ సిబ్బంది బుధవారం నిర్మల్ జిల్లా భైంసాలోని మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన వారాంతపు సమావేశంలో నల్లబ్యాడ్జీలు ధరించి శాంతియుత నిరసన తెలిపారు. అనంతరం ఎంపీడీవో సుధాకర్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు.

కడెం, జనవరి 29: మూడు నెలలుగా జీతాలు రాక ఇబ్బందులు పడుతున్నామని, తక్షణమే తమకు జీతాలు ఇప్పించాలని ఆదుకోవాలని ఈజీఎస్ ఉద్యోగులు కడెంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో అరుణకు వినతిపత్రం అందజేశారు. తమ ఇబ్బందులను గుర్తించి పెండింగ్‌లో ఉన్న మూడు నెలల జీతాలు ఇచ్చి ఆదుకోవాలని కోరారు. ఇక్కడ ఏపీవో జయదేవ్, సిబ్బంది కాంతారావు, కవిత, లక్ష్మి ఉన్నారు.

దస్తురాబాద్, జనవరి 29 : తమ సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ఉపాధి హామీ ఉద్యోగులు నిర్మల్ జిల్లా దస్తురాబాద్ లోని ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం సూపరింటెండెంట్ గోపాల్ కిషన్‌కు వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వం తక్షణమే పెండింగ్‌లో ఉన్న జీతాలను చెల్లించి,ప్రతి నెల ఒకటవ తేదీన జీతాలు విడుదల చేయాలని కోరారు. ఇక్కడ ఉపాధి హామీ ఉద్యోగులు గణేశ్, కాంతం,గంగారాజం, శేఖర్, శ్రీనివాస్ ఉన్నారు.

ముథోల్ నియోజకవర్గాన్ని ఎడ్యుకేషన్ హబ్‌గా మారుస్తా

ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేస్తున్న ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్

భైంసా, జనవరి, 29 : ముథోల్ నియోజకవర్గాన్ని ఎడ్యుకేషన్ హబ్‌గా మారుస్తానని ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ అన్నారు. బుధవారం నిర్మల్ జిల్లా భైంసాలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్న డివిజన్ లెవల్ క్రీడాపోటీలు ముగింపు కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. క్రీడలు మానసికోల్లాసానికి దోహదపడుతాయన్నారు. క్రీడా పరికరాల నిమిత్తం రూ. 2 లక్షలు, లైబ్రరీ అభివృద్ధి కోసం రూ.లక్ష, ఇతర పనిముట్ల నిమిత్తం రూ.10లు కలెక్టర్ నిధుల నుంచి మంజూరు చేయిస్తానని తెలిపారు. అనంతరం క్రీడా పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. అంతేగాకుండా ఫిజికల్ డైరెక్టర్ ఓం ప్రకాశ్‌ను ఎమ్మెల్యే అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కర్రోల్ల బుచ్చయ్య, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కబడ్డీ పురుషుల జిల్లా జట్టు ఎంపిక పోటీలు

భైంసా, జనవరి 29: నిర్మల్ జిల్లా భైంసాలోని వేదం తపోవన్ పాఠశాలలో బుధవారం కబడ్డీ పురుషుల జిల్లా జట్టు ఎంపిక పోటీలు నిర్వహించారు. ఇందులో పది జట్ల వరకు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా కబడ్డీ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి సునీల్ మాట్లాడుతూ ఇందులో గెలుపొందిన పిల్లలకు ఫిబ్రవరి 4 నుంచి 7 వ తేదీ వరకు ఆదిలాబాద్ జిల్లా రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు జిల్లా జట్టు తరపున ప్రాతినిధ్యం వహిస్తారన్నారు. కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి, రాము, సంతోష్ రెడ్డి, మురళీ, సునీల్, భూమేశ్, ప్రవీణ్, కైలాస్ పాల్గొన్నారు.

ముగిసిన సదల్‌పూర్ జాతర


దహీ హండి కళ నిర్వహిస్తున్న భక్తులు

బేల, జనవరి 29: ఆదిలాబాద్ జిల్లా బేల మండలంలోని సదల్‌పూర్‌లో నిర్వహిస్తున్న జంగీ జాతర బుధవారం ముగిసింది. వారం రోజులుగా జరిగే జాతరకు తెలంగాణ, ఆంధ్ర నుండే కాకుండా మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ నుంచి వేలాది సంఖ్యలో భక్తులు దర్శనం కోసం వచ్చారు. భక్తులచేత పూజలు అందుకున్న మహాదేవ్, భైరంలకు ముగింపు సందర్భంగా భజన బృందాలు, డప్పు చప్పుళ్ల నడుమ కోరంగే సోనేరావ్ దంపతులు ప్రత్యేక పూజలు, పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. అనంతరం దహీ హండి కళా నిర్వహించి భక్తులకు ప్రసాదాలు అందించారు. కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు జాంగ్‌శావ్, కుశాల్ రావ్, అరుణ్, రాందాస్ పాల్గొన్నారు.

పోలీసు సేవలను వినియోగించుకోవాలి

ఫిర్యాదు దారులతో మాట్లాడుతున్న ఎస్పీ జానకీ షర్మిల

భైంసా, జనవరి 29 : ప్రజలు నిర్భయంగా పోలీసు సేవలను వినియోగించుకోవాలని నిర్మల్ ఎస్పీ జానకీ షర్మిల అన్నారు. బుధవారం భైంసాలోని ఎస్పీ ట్రాన్సిట్ క్యాంపులో ఏర్పాటు చేసిన నిర్మల్ పోలీస్.. మీ పోలీస్ కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి ఫిర్యాదుల స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. అంతేగాకుండా ఫిర్యాదు దారుల నుంచి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్లకు ఫోన్ చేసి సూచనలు చేసినట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో ఏఎస్పీ అవినాశ్ కుమార్, సీఐ గోపీనాథ్, రూరల్ సీఐ నైలు పాల్గొన్నారు.

హనుమాన్ ఆలయంలో చోరీ

సోన్, జనవరి 29 : నిర్మల్ జిల్లా సోన్ మండలంలోని బొప్పారం గ్రామంలో గల హనుమాన్ మందిరంలో మంగళవారం దొంగలు చొరబడి హుండీని పగులగొట్టారు. అందులో ఉన్న నగదు రూ. 5వేలను ఎత్తుకెళ్లారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ హుస్సేన్ తెలిపారు.

వేర్వేరు కారణాలతో ఇద్దరు ఆత్మహత్య

సారంగాపూర్, జనవరి 29: నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలం చించోలి(బీ) గ్రామానికి చెందిన కొంతం రమేశ్ (22) పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం...రమేశ్ కొంత కాలంగా ఫైల్స్ వ్యాధితో బాధపడుతున్నాడు. మూడు నెలల కిందట ఆపరేషన్ చేయించిన తగ్గకపోవడంతో మనస్థాపం చెంది తన ఇంటి పైన గల రేకులషెడ్డులో లుంగీతో ఉరివేసుకున్నాడు. తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సాయికుమార్ తెలిపారు.

పురుగుల మందు తాగి..

సారంగాపూర్, జనవరి 29 : నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలంలోని బోరింగ్‌తండాకు చెందిన జాదవ్ సంజీవ్ (22) కొద్ది రోజుల నుంచి మద్యానికి బానిసయ్యాడు. తల్లి మందలించడంతో తీవ్ర మనస్థాపానికి గురై జీవితంపై విరక్తి చెంది తన చేను వద్ద జాదవ్ సంజీవ్ బుధవారం పురుగుల మందుతాగాడు. కుటుంబ సభ్యులు గమనించి నిర్మల్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సాయికుమార్ తెలిపారు.

వేసవిలో అధికంగా బోరుబావులు వేయవద్దు

నిర్మల్ చైన్‌గేట్, జనవరి 29: నిర్మల్ జిల్లాలో అధికంగా బోరుబావులు వాడడం వల్ల భూగర్భజలాలు అడుగంటే అవకాశం ఉండడంతో వేసవిలో బోరుబావులు వేయవద్దని భూగర్భగనుల శాఖ ఉపసంచాలకుడు శ్రీనివాస్‌బాబు పేర్కొన్నారు. జిల్లాలో ఈ ఏడాది వర్షపాతం 12 శాతం అధికంగా కురిసిన వ్యవసాయం కొరకు ఎక్కువ భూగర్భజలాలు వాడుతున్నారని తెలిపారు. జిల్లాలో 45 వేలకు పైగా బోరుబావులున్నట్లు తెలిపారు. జిల్లాలో భూగర్భజల శాఖ జనవరి నెలలో 42 పిజోమీటర్ల ద్వారా సేకరించిన భూగర్భజలాల సరాసరి నీటి మట్టం 7.63 మీటర్లు గా నమోదైనట్లు తెలిపారు. కొత్తగా బోరుబావులు వేయడం ద్వారా నీరు అడుగంటి తాగు నీటి అవసరాలకు ఇబ్బందులు ఏర్పడే ఆస్కారం ఉందన్నారు.

అభివృద్ధి పనులకు భూమి పూజ

ఉట్నూర్: పనులు ప్రారంభిస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే

ఉట్నూర్, జనవరి 29: ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ వినాయక చౌక్ లోని బాలుర ఆశ్రమ పాఠశాలలో రూ.కోటి కేంద్ర నిధులతో చేపట్టే డార్మెంటరీ నిర్మాణానికి బుధవారం దిలాబాద్ ఎంపీ నగేశ్, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్ భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ సామ ప్రభాకర్‌రెడ్డి, డీఈ తానాజీ, జైనూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జైవంత్ రావ్, రాజేశ్వర్, సుమన్ బాయి, రమేశ్, తిరుపతి, నాయకులు పాల్గొన్నారు.

ఉట్నూర్ రూరల్, జనవరి 29: ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండలంలోని బాలుర ఆశ్రమ పాఠశాల, లాల్‌టెక్డిలోని గిరిజన గురుకుల కళాశాల, ఏందా గ్రామంలోని ఆశ్రమ పాఠశాలలో అదనపు గదుల నిర్మాణానికి ఆదిలాబాద్ ఎంపీ నగేశ్, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ భూమి పూజ చేశారు. కార్యక్రమంలో ఆర్‌టీఏ సభ్యుడు దూట రాజేశ్వర్, మర్సుకోల తిరుపతి, రమేశ్, సుమన్ బాయి, నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

న్యాయ చట్టాలపై అవగాహన కల్పించాలి

ఇంద్రవెల్లి, జనవరి 29 : ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలంలోని కేస్లాపూర్ నాగోబా జాతరలో ప్రజలకు న్యాయ సేవాధికారాలతో పాటు చట్టాలపై అవగాహన కల్పించాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, డీఎల్ఎస్ఏ సెక్రటరీ సివిల్ జడ్జి సౌజన్య అన్నారు. బుధవారం నాగోబా జాతరలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ వివిధ రకాల స్టాల్స్‌ను పరిశీలించారు. లీగల్ స్టాల్‌లో ఏర్పాటు చేసిన చిత్రాలను పరిశీలించారు. కార్యక్రమంలో ఉట్నూర్ సీఐ మొగిలి, ఉట్నూర్ బార్ అసోసియేషన్ న్యాయవాదులు బాపురెడ్డి, జమీర్‌ఖాన్, బానోత్ జగన్ నాయక్, జైవంత్‌రావ్, కుడెల్లి అశోక్, వినోద్, డీఎల్ఎస్ఏ సిబ్బంది శశికళ శ్యామ్, లత పాల్గొన్నారు.

ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తే చర్యలు

ఎదులాపురం, జనవరి 29 : ఆదిలాబాద్ లోని బాబు జగ్జీవన్ రామ్ చౌక్ వద్ద కటౌట్లు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంతో రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని డీఎస్పీ జీవన్ రెడ్డి అన్నారు. బుధవారం పోలీస్ శాఖ, మున్సిపల్ అధికారులు ప్రత్యేక హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు. కటౌట్లు, ఫ్లెక్సీలు పెట్టరాదని, ఏర్పాటు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ సీవీఎన్ రాజు, డీఎస్పీ జీవన్ రెడ్డి హెచ్చరించారు. కార్యక్రమంలో సీఐలు సునీల్ కుమార్, ప్రణయ్ కుమార్ పాల్గొన్నారు.

పంచర్ షాపులో అగ్నిప్రమాదం

బోథ్, జనవరి 29: ఆదిలాబాద్ జిల్లా సొనాల బస్టాండ్ సమీపంలోని మహ్మద్ దావుద్‌కు చెందిన పంచర్ షాపులో మంగళవారం రాత్రి ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం సంభవించింది. గమనించిన చుట్టు పక్కల వారు దావుద్‌కు సమాచారం అందించారు. మంటలను ఆర్పి వేశారు. ఈ ప్రమాదంలో రూ.లక్ష 80 వేల ఆస్తి నష్టం జరిగినట్లు బాధితుడు తెలిపాడు. ప్రభుత్వం నష్టపరిహారం అందించాలని కోరుతున్నాడు. బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ తెలిపారు.

మిద్దెచింత గ్రామానికి సౌకర్యాలు కల్పించాలి

కడెం, జనవరి 29: నిర్మల్ జిలాల కడెం మండలంలోని మిద్దెచింత గ్రామానికి విద్యుత్, రోడ్డు, ఇతర సౌకర్యాలు కల్పించాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి సునారికారి రాజేశ్ అన్నారు. బుధవారం పార్టీ నాయకులతో కలిసి గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో కనీస సౌకర్యాలు లేకపోవడంపై ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా కోశాధికారి దుర్గం లింగన్న, నాయకులు ఆత్రం మాణిక్‌రావ్, సోయం బలవంతరావ్, మోతీరావ్, మోహన్‌రావ్, చందు, శ్రీరాం, భీంరావ్, లింగు పాల్గొన్నారు.

టీబీ నిర్మూలనే ధ్యేయం

వివరాలు తెలుసుకుంటున్న డీటీసీవో, డబ్ల్యూహెచ్‌వో

నేరడిగొండ, జనవరి 29 : గ్రామాల్లో టీబీని పూర్తి స్థాయిలో అంతమొందించడమే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు డీటీసీవో సుమలత తెలిపారు. బుధవారం మండలంలోని తర్నం(కె) గ్రామంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. 14 మంది వద్ద శాంపిల్స్‌ను సేకరించినట్లు తెలిపారు. అందులో పాజిటివ్ వచ్చిన వారికి ప్రభుత్వం ఉచితంగా మందులను అందించి, పూర్తిస్థాయిలో నిర్మూలించేలా చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డబ్ల్యూహెచ్‌వో విష్ణు, హెచ్ఈవో పవార్ రవీందర్, హెచ్ఎస్ సంతోష్, ఎంఎల్‌హెచ్‌పీ వాణి, సుధ, దేవీదాస్, హెచ్ఏ నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

భోరజ్ మండల ఏర్పాట్లు పరిశీలన

తహసీల్ కార్యాలయాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ శ్యామలాదేవి

జైనథ్, జనవరి 29 : ఆదిలాబాద్ జిల్లా భోరజ్ మండల నూతన తహసీల్ కార్యాలయాన్ని ఈ నెల 31వ తేదీన ఇన్‌చార్జి మంత్రి సీతక్క చేతుల మీదుగా ప్రారంభించనున్నారు. బుధవారం భోరజ్ మండల తహసీల్, ఎంపీడీవో కార్యాలయాలను ఆదిలాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ శ్యామలాదేవి పరిశీలించారు. ఆమె వెంట ఆదిలాబాద్ ఆర్డీవో వినోద్, తహసీల్దార్ శ్యాంసుందర్, ఆర్ఐ భరద్వాజ్, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

రైతులకు నువ్వుల విత్తనాలు పంపిణీ

ఇచ్చోడ, జనవరి 29: ఆదిలాబాద్ జిల్లా సిరికొండ మండలం రాజంపేట గ్రామంలో (టీఎస్పీ) ట్రైబల్ సబ్ ప్లాన్‌లో భాగంగా ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం జగిత్యాల, అఖిల భారత నువ్వుల సమన్వయ పరిశోధన, వ్యవసాయ పరిశోధన స్థానం ఆదిలాబాద్ ఆధ్వర్యంలో బుధవారం గిరిజన రైతులకు నువ్వుల విత్తనాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం జగిత్యాల శాస్త్రవేత్తలు డాక్టర్ పద్మజ, డాక్టర్ బలరాం, డాక్టర్ శ్రీధర్, హెచ్ అసోసియేట్ డీన్ డాక్టర్ అనిత, డాక్టర్ రాజేందర్ రెడ్డి, మండల వ్యవసాయాధికారి రాథోడ్ శ్రద్ధ, ఏవోలు రోహిణి, ప్రవీణ్ కుమార్, ఎంపీడీవో రవీందర్, రైతులు పాల్గొన్నారు.

కడ్తాల్ 'వై' జంక్షన్ సందర్శన

సోన్, జనవరి 29: నిర్మల్ జిల్లా సోన్ మండలంలోని కడ్తాల్ వై జంక్షన్ వద్ద నిర్మించిన అండర్ బ్రిడ్జిని బుధవారం ఆర్డీవోలు రత్నాకల్యాణి, దుర్గప్రసాద్ సందర్శించారు. రోడ్డు నిర్మాణంలో కడ్తాల్ వై జంక్షన్ వద్ద వాహనాల రాకపోకలు పరిశీలించి మ్యాప్‌ను తయారు చేశారు. ఈ నివేదికను ఉన్నతాధికారులకు పంపనున్నట్లు వారు తెలిపారు. వారి వెంట తహసీల్దార్ మల్లేశ్, మాజీ ఎంపీపీ సత్యనారాయణగౌడ్, నాయకులు, గ్రామస్తులు ఉన్నారు.

విద్యార్థులు పాఠశాలకు వచ్చేలా చూడాలి

సోన్, జనవరి 29: విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చేలా చూడాలని డీఈవో రామారావు అన్నారు. బుధవారం నిర్మల్ మండలం చిట్యాల్ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఉదయం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్న విధానాన్ని పరిశీలించారు. పాఠశాలకు రాని విద్యార్థులను తరగతులకు హాజరయ్యేలా చూడాలని సూచించారు. అదే విధంగా ఈ ఏడాది కూడా వందశాతం ఫలితాలు వచ్చేలా ఇప్పటి నుంచే ప్రణాళికబద్ధంగా చదువాలన్నారు. ఆయన వెంట ప్రధానోపాధ్యాయుడు గణేశ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

ఆస్తి పన్నులు సకాలంలో చెల్లించాలి

భైంసా, జనవరి 29: ప్రజలు ఆస్తి పన్నులు సకాలంలో చెల్లించాలని మున్సిపల్ కమిషనర్ రాజేశ్ కుమార్ అన్నారు. బుధవారం నిర్మల్ జిల్లా భైంసాలోని పలు దుకాణ సముదాయాలకు సంబంధించి ఆస్తి పన్ను వసూలు కార్యక్రమంలో పాల్గొన్నారు. మార్చి 31తో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం గడువు ముగియనుందని సకాలంలో చెల్లించి పట్టణాభివృద్ధికి సహకరించాలని కోరారు. ఆయన వెంట మేనేజర్ గౌరీశ్ కుమార్, ఇన్‌చార్జి ఆర్‌వో రమేశ్, ఇన్‌చార్జి రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ఇతేషాం అలీఖాన్, బిల్ కలెక్టర్లు ఉన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

పరామర్శిస్తున్న బీఆర్ఎస్ నాయకురాలు పడకంటి రమాదేవి

ముథోల్, జనవరి 29: నిర్మల్ జిల్లా ముథోల్ మండలంలోని ఆష్టా గ్రామంలో ఇటీవల అనాథలుగా మారిన పిల్లలను బుధవారం బీఆర్ఎస్ నాయకురాలు పడకంటి రమాదేవి పరామర్శించారు. కుటుంబ వివరాలను తెలుసుకొని తక్షణ సాయం కింద రూ. 0 వేల ఆర్థిక సాయం అందజేశారు. పిల్లలు అధైర్యపడవద్దని అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా కల్పించారు. ఆమె వెంట నాయకులు అశోక్, గ్రామస్తులు ఉన్నారు. అలాగే అమ్మనాన్న ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ఆంజనేయులు పరామర్శించారు.

జాతీయ స్థాయి పోటీలకు విద్యార్థులు ఎంపిక

నిర్మల్ అర్బన్, జనవరి 29: నిర్మల్ జిల్లాతానూర్ మండలంలోని బోసి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న విద్యార్థులు శ్యాముల్ వార్ అభిజ్ఞ, చాదల ప్రవీణ్ కుమార్ జాతీయ స్థాయి రామన్ అవార్డు ఫైనల్ పోటీలకు ఎంపికైనట్లు జిల్లా సైన్స్ అధికారి డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. ది ఇన్నోవేటివ్ అండ్ సైన్స్ ప్రమోషన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 1, 2వ తేదీల్లో బెంగళూర్‌లో నిర్వహించే పోటీల్లో వీరు పాల్గొంటున్నారని పేర్కొన్నారు. విద్యార్థులను డీఈవో రామారావు, గైడ్ టీచర్ సుధాకర్, ఉపాధ్యాయులు అభినందించారు.

31న నిర్మల్‌లో జాబ్ మేళా

నిర్మల్ అర్బన్, జనవరి 29: ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ప్రైవేట్ రంగంలో ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఈ నెల 31వ తేదీన నిర్మల్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి గోవింద్ తెలిపారు. పేటీఎం కంపెనీలో 50 సేల్స్ ఎగ్జిక్యూటివ్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు. జాబ్‌మేళాకు హాజరయ్యే వారు మరిన్ని వివరాలకు 9390227923,9441535353నంబర్లను సంప్రదించాలని సూచించారు.

కమిటీ సభ్యుల ఎన్నిక

ఎదులాపురం,జనవరి 29 : ఖమ్మంలో ఇటీవల జరిగిన పీడీఎస్‌యూ వీలీన సభలో ఆదిలాబాద్ జిల్లా నుంచి జిల్లా ప్రధాన కార్యదర్శి మడావి గణేశ్, జిల్లా ఉపాధ్యక్షురాలు దీపలక్ష్మిలను తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎనుకున్నారు. విద్యారంగ సమస్యల పరిష్కారానికై అలుపెరుగని పోరాటం చేస్తామని వారు స్పష్టం చేశారు.

మిత్రురాలికి ఆర్థిక సాయం

నర్సాపూర్(జీ), జనవరి 29 : నర్సాపూర్(జీ)కి చెందిన దర్శనం రవి కొన్ని నెలల క్రితం మృతి చెందాడు. భర్త మరణించిన నుంచి స్నేహలత అనారోగ్యంతో బాధపడుతుంది. ఈ విషయం తెలుసుకున్న ఆమెతో కలిసి చదువుకున్న జడ్పీహెచ్ఎస్ 2002– 03 పదో తరగతి పూర్వ విద్యార్థులు రూ. 20 వేల నగదును పోగు చేసి ఆమెకు అందజేశారు.